ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 8 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5



తమ పదేళ్ల పోరాటం వల్లే ఆదిలాబాద్ విమానాశ్రయం మంజూరు

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

5

# అధికారులు ప్రజావాణి ఫిర్యాదులపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 7, (ప్రజా జ్యోతి) అధికారులు ప్రజావాణిలో వ చ్చే ప్రజల సమస్యలపై, ఫిర్యా దులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరించే దిశగా కృ షి చేయాలని ఆదిలాబాద్ జి ల్లా కలెక్టర్ రాజేర్షి షా ఆదేశిం చారు.ప్రజావాణి లో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమా వే శ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వీకరించారు.ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా వాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏ ర్పా టు చేసిన ప్రజాఫిర్యాదులలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారు ల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ సం దర్భంగా 111 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందనీ ఆన్నారు.గతంలో ఎలుగు బం టి దాడిలో గాయపడిన తల మడుగు మండలం లోని వ్యక్తి కి 5 లక్షల రూపాయల చెక్కు ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గ్రీ వెన్స్ లో అందజేశారు.వివిధ శాఖలకు సంబంధించి విద్యా, వైద్యం, మున్సిపల్, ఎస్సీ , బిసి కార్పోరేషన్, విద్యుత్తు, పంచాయితి, రెవెన్యు, మహి ళా శిశు సంక్షేమ శాఖ, తదితర శాఖల నుండి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధి కా రులకు తక్షణమే పరిష్కరించా లని ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.





## చిరకాల భూవివాదానికి ముగింపు

2

తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్‌కి ధన్యవాదాలు

30 గుంటల భూమి కూస కిష్టయ్య కుటుంబానికి రిజిస్ట్రేషన్

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

కాలినడకన గ్రామంలో పర్య టించి, సమస్యలు పరిశీలించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తా



2

# జనహిత అన్నపూర్ణ 328వ సారి అన్నదాన కార్యక్రమం

## పేరపల్లి ఉదయ్ కుమార్ జయంతి సందర్భంగా అన్నదానం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 328 వ సారి సోమవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 328 వ సారి దాతల కోరిక మేరకు దాత కీ.శే. పేరపల్లి ఉదయ్ కుమార్ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్ కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రగతి పతం వైపు ప్రయాణం

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** మండలంలోని పార్ పెల్లి గ్రామంలో భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. భాజాపా మండల అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య మాట్లాడుతు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రగతి పతం వైపు ప్రయాణిస్తుందని అన్నారు. అనంతరం రామ జన్మ భూమి కోసం అయోధ్యకు వెళ్ళిన కర సేవకులను సన్మానించారు. మిఠాయిలను పంచి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వేడుకల కన్వీనర్ అడ్వాల రమేష్,కో కన్వీనర్ జీవన్ రెడ్డి, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, మెంగు అనీల్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.ద

# యాదవ సంఘం భవనానికి నిధులు మంజూరు

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** మండలంలోని నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామంలో యాదవ సంఘం భవనానికి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు యాదవ సంఘం సభ్యులు సోమవారం రోజన మహేశ్వర్ రెడ్డిని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అడ్వాల రమేష్, నర్సాపూర్ (డబ్ల్యూ) మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, యాదవ సంఘ సభ్యులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## కాలినడకన గ్రామంలో పర్య టించి, సమస్యలు పరిశీలించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తా

**నేరడిగొండ ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** నెరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామంలో పైలెట్ ప్రా జెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాధ వ్ కి గ్రామస్తులు ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ముందుగా వాంకిడి గ్రామాన్ని కాలినడకన సందర్శించారు. గ్రామంలో తిరుగుతూ భూమి పూజలు చేశారు. ఈ సంద ర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి శాలువలతో సన్మానించారు. అనంతరం ఏ ర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గ్రామాన్ని కాలినడకన తిరిగి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని ఈ లిస్టులో కొందరి కి ఇండ్లు రాలేవని వారికి కూ డా వచ్చేలా కృషి చేస్తానని, ఎవరు ఆందోళన చెందొద్దని గ్రామ అభివృద్ధి కోసం కోటి రూపాయలు మంజూరు చేసా నని తెలిపారు. మరికొన్ని రోజు ల్లో గ్రామంలో అన్ని సీసీ రోడ్ల నిర్మాణం పూర్తవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ సర్పంచ్ రాజు, నెరడి గొండ వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, పండరీ, గులాబ్, గు లాబ్, నజీర్, భారత్ తో పా టు తదితరులు పాల్గొన్నారు.



# చిరకాల భూవివాదానికి ముగింపు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** చిరకాలంగా సాగుతున్న భూవివాదానికి మంచిర్యాల జిల్లా తాండూరు మండలం తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ప్రజావాణిలో అందిన ఫిర్యాదును దృష్టిలోకి తీసుకొని, సోమవారం అచలాపూర్ గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు. సర్వే నంబరు 820లోని 30 గుంటల వ్యవసాయ భూమిని పరిశీలించగా, పొట్లపల్లి బానయ్య తండ్రి చిన్న రామయ్య 1991లో తన భూమిని కూస కిష్టయ్య తండ్రి రాజయ్యకు రిజిస్ట్రేషన్ ద్వారా విక్రయించినట్లు రికార్డులు వెల్లడించాయి. అప్పటి నుంచే కూస కిష్టయ్య ఆ భూమిని సాగు చేసుకుంటున్నప్పటికీ, మోటేషన్ నమోదు చేయకపోవడంతో పట్టా తమ పేరుపై లేని పరిస్థితి కొనసాగింది. ఇకపోతే బానయ్య మరణంతో ఆయన భార్య భీమక్కకు విరాసత్ పట్టా జారీ కాగా, భవిష్యత్తులో ఆమె తన కుమారుడు పొట్లపల్లి మహేష్ కు భూమిని సెల్ డీడ్ ద్వారా బదలాయించారు. ఇలా భూమిపై యాజమాన్య హక్కు పట్ల అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ చొరవ తీసుకొని రెండు కుటుంబాలను కలిపి చట్టపరమైన స్పష్టత ఇచ్చారు. కూస కిష్టయ్య పేరుపై భూమి రిజిస్ట్రేషన్ చేయబడింది. వెంటనే ఆన్ లైన్ పట్టా పాస్ బుక్ ను కూడా జారీ చేసి బాధిత కుటుంబానికి అందజేశారు. తహసిల్దార్ చొరవతో సమస్యను శాంతియుతంగా పరిష్కరించడంతో ఇరు కుటుంబాల సభ్యులు కలెక్టర్ కుమార్ దీపక్, తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భూవివాదాలపై అధికారుల వేగవంతమైన స్పందన పట్ల స్థానికులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

# ఉద్యోగాల భర్తీ కొరకు ఈ నెల 8న ఎన్రోల్మెంట్ డ్రైవ్

## జిల్లా ఉపాధి కల్పన అధికారి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):**తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్కామ్), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాక క్రింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారా అర్హత, నైపుణ్యం కలిగిన, సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశాలలో ఉద్యోగాల భర్తీ కొరకు ఈ నెల 8న జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సిరామిక్ కాస్టర్, జూనియర్ ప్రాసెస్ ఆపరేటర్, ప్రెస్ మెకానిక్, పాలిషింగ్ మెకానిక్, డిజైనర్, ప్రొడక్షన్ సూపర్వైజర్, బాడీ ప్రిపరేషన్ ఇన్చార్జ్, ఫోర్క్లి ఆపరేటర్, షావెల్ ఆపరేటర్ లకు యు.ఎ. ఈ. లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు 18-40 సం.ల మధ్య వయస్సుతో పాటు అర్హతలు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించబడిన రెస్యూమ్ను tomcom.resume@gmail.com, www.tomcom.telangana.gov.in, 9440049937, 9440049861, 9440051452 నంబర్లలో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# టైగర్ జోన్ అటవీ క్షేత్రాధికారులపై కొరడా ఝుళిపిస్తున్న ఉన్నతాధికారులు

## మరో డిప్యూటీ రేంజ్ అధికారి సస్పెన్షన్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతి అక్రమా లపై ఉన్నతాధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. టైగర్ జోన్ ప్రత్యేక అటవీ ప్రాంతంలో అడ వులను, కలపను రక్షించాల్సిన అటవీ అధికారులు కంచె చేను మేసే అనే సామెతను మరిపిం చే విధంగా ప్రవర్తించడం వల్ల అడవులు అంతరించి పోతు న్నాయి.స్మగ్లర్లు ఇదే అదునుగా చేసుకొని చేతివాటం అప్పగి స్తూ అక్రమ కలప రవాణాకు ఎగబడుతున్నారు. దీంతో అ టవీ ప్రాంతం నుండి విలువైన టేకు కలప తరలిపోతూ పూర్తి గా సన్నగిల్లిపోతుంది. దీనికి ప్ర ధాన కారణం సంబంధిత అ ట వీశాఖ అధికారులే కారణమని ఆలస్యంగా గుర్తిస్తున్న ఉన్నతా ధికారులు ఒక్కొక్కరిపై వేటు వేస్తున్నారు. టైగర్ జోన్ అటవీ ప్రాంతాన్ని కనురెప్పల కాపాడు కుంటున్న ఉన్నతాధికారులు దీ నిప్రత్యేక నిఘా ఏర్పాటు చే సినట్లు తెలుస్తోంది. గత రెండు నెలల క్రితం ఇదే సిరిచెల్మ టైగ ర్ జోన్ రేంజ్ పరిధిలోని సిరి కొండ డిప్యూటీ రేంజ్ అధికారి ని సస్పెండ్ చేసిన ఉన్నతాధి కారులు అదేస్థానంలో ఇటీవలే ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించి న మరో అధికారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశా రు. సోమవారం ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇన్చార్జి గా ఉ న్న సిరికొండ డిప్యూటీ రేంజ్ అ ధికారి అజ్మీరా నరేష్ ని సస్పెం డ్ చేస్తూ ఉన్నతాధి కారులు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవ ల అటవీ అధికారులు సీజ్ చే సిన ఒక వాహనంలో అక్రమం గా వెదురు (కంక బొంగులు) కలప తరలించిన కవ్వాల్ టైగ ర్ జోన్ సిరిచెల్మ రేంజ్ లో ఉన్న సిరికొండ డిప్యూటీ రేంజ్ అట వీ అధికారి అజ్మీర్ నరేష్ స స్పెండ్ కు గురైన సంఘటన సంచలనం కలిగిస్తుంది. సిరి చెల్మ కవ్వాల్ టైగర్ జోన్ రేంజ్ పరిధిలోని సిరికొండ డిప్యూటీ రేంజ్ అధికారిగా గతంలో విధు లు నిర్వహించిన గీరయ్య రెం డు నెలల క్రితం ఇదే అక్రమ కలప రవాణాలో సస్పెండ్ అ య్యారు. ఆయన స్థానంలో ఇంద్రవెల్లి కవ్వాల్ టైగర్ జోన్ రేంజ్ పరిధిలో విధులు నిర్వ హిస్తున్న అజ్మీరా నరేష్ కు సిరి కొండ డిప్యూటీ రేంజ్ అధికారి గా అదనపు బాధ్యతలు అప్ప గించారు.

### వివరాలు ఇలా ఉన్నాయి

ఇంద్రవెల్లి అటవీ అధికారులు గత ఏడాది క్రితం అక్రమంగా క లపను రవాణా చేస్తున్న టీఎస్ 30 టి 1970 నెంబర్ గల బొలె రో వాహనంను పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ వాహనా న్ని సీజ్ చేసి టైగర్ జోన్ రేంజ్ కార్యాలయం కు తరలించారు. సీజ్ చేసిన బొలెరో వాహనంలో సదర్ అధికారి గత నెల 21న అక్రమంగా వెదురు బొంగులను రవాణా చేస్తున్న నేపథ్యంలో అదే రోజు రాత్రి సమయంలో ఉట్నూర్ రేంజ్ పరిధిలో ఉన్న కొత్త గూడ చెక్ పోస్ట్ వద్ద డ్యూ టీలో ఉన్న అక్కడి డిప్యూటీ రేంజ్ అధికారిని ప్రియాంక సి బ్బందితో కలిసి ఆ వాహనం త నిఖీ చేశారు. తనిఖీ చేస్తున్న ప్పుడు వాహనంలో ఇద్దరు ఫా రెస్ట్ బీట్ అధికారులు, వాచ్ మెన్ లు ఉన్నారు. సీజ్ చేసిన వాహనాన్ని వాడకానికి ఎవరు అనుమతి ఇచ్చారని, వెదురు బొంగులు అక్రమంగా ఎక్కడికి తరలిస్తున్నారని ఆమె ప్రశ్నిం చారు. డిప్యూటీ రేంజ్ అధికారి అజ్మీరా నరేష్ ఆదేశాల మేరకు ఈ సీజ్ చేసిన వాహనంలో వె దురు బొంగులు తరలిస్తున్నట్లు వారు తలుపడం తో తనిఖీ చే స్తున్న అధికారులందరూ ఒక్క సారిగా అవ్వక్కయ్యారు. దీని పై బాసర జోన్ నిర్మల్ జిల్లా సి సి ఎఫ్ శర్వానంద్ కు సమా చారం అందించారు. వెంటనే ఆయన దీనిపై సమగ్ర విచార ణ చేపట్టారు. సదరు అధికారి అవినీతికి పాల్పడుతున్నట్లు రుజువు కావడంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశా రు. దీనిపై ఇచ్చోడ లో ఉన్న సిరిచెల్మ కవ్వాల్ టైగర్ జోన్ అధికారి నాగవత్ స్వామి ని వివరాలకు సంప్రదించే ప్ర య త్నం చేయగా ఆయన అందు బాటులో లేకపోయారు.

# 12న పాలిటెక్నిక్‌లో పూర్వ సమ్మేళనం

## విద్యార్థులు పాల్గొనాలని పిలుపు

## 40 బ్యాచులకు పైగా పూర్తి

పట్టణంలోని ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో చరిత్రలలో మొదటిసారిగా 1980 నుండి అన్ని బ్యాచులకు సంబంధించి పూర్వ సమ్మేళనన్నాని ఈనెల 12న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సమ్మేళనానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్ బండి రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. అందుబాటులో ఉన్న అల్యూమ్ని మెంబర్స్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 12న జరిగే కార్యక్రమంపై చర్చించారు. పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ పలు సలహా సూచనలు ఇచ్చారు. ఈవెంట్ కు సంబంధించి పలువురికి పలు బాధ్యతలు ఇస్తూ పలు కమిటీలను వేశారు. అనంతరం అడహాక్ కమిటీని పూర్వ విద్యార్థుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా అభయ్ రాజ్, కార్యదర్శిగా ఉమ శంకర్, కోశాధికారిగా విజయ్ బాబు, కమిటీ సభ్యులుగా ఫాతిమా, నీల్ కమల్, జి.శ్రీకాంత్, ఆర్ సందీప్, ఆర్.ప్రణయ్, టి.అజయ్, ఎన్ రుత్విక్ ను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే ఈనెల 12న పూర్వ విద్యార్థుల మొదటి అల్యూమ్ని సమావేశం జరగనున్నట్లు ప్రిన్సిపాల్ బండి రాంబాబు పేర్కొన్నారు. 1980 నుండి 2024 వరకు దాదాపు 40కి పైగా బ్యాచులు పూర్తయ్యాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. వారికి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా సందేశాన్ని పంపుతూ సమ్మేళనానికి ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. కలిసి చదువుకున్న రోజులను నెమరవేసుకోవడానికి, తోటి స్నేహితులను, అధ్యాపకులను కలవడానికి ఇదొక మంచి వేదిక అని కొనియాడారు. కావున పూర్వ విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



# తెలంగాణ కెనడా సంఘం (టీసిఏ), టొరంటోలో కనుల విందుగా అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి, శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** తెలంగాణ కెనడా సంఘం (టి సిఎ) ఆధ్వర్యంలో కెనడా లోని గ్రేటర్ టొరంటో నగరంలో తె లంగాణ వాస్తవ్యులు ఉగాది పండుగ సాంస్కృతిక ఉత్సవా లు, శ్రీరామ నవమిఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపు కున్నారు.ఈ సంబరాలను తె లంగాణ కెనడా అసోసియేష న్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఆధ్వ ర్యంలో బోర్డు అఫ్ ట్రస్టీ, వ్యవ స్థాపక సభ్యుల సహకారంతో విజయవంతం చేశారు. ఉగాది పండుగ నాడు పురోహితులు నరసింహాచార్యులు శ్రోతలకు పంచాంగ శ్రవణం చేయగా శ్రీ రామ నవమి నాడు పురోహి తులు శ్రీ శ్రీకాంత్ కాసర్ల సీతా రాముల కల్యాణ ఉత్సవాలు జరిపించారు.ఈ సంవత్సరం మునుపెన్నడు లేనట్టుగా 13 సంవత్సరాల లోపు చిన్నారు లకు స్పెల్లింగ్ ఛాలెంజ్ పోటి లను నిర్వహించారు. దీనికి చి న్నారుల నుంచి అనూహ్యమై న స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి "బెస్ట్ బ్రెయిన్స్" అధినేత రమేష్ న్యాయ నిర్ణేత గా వ్యవహరించారు. ఈ పోటి లో గెలిచిన చిన్నారులకు ట్రోఫి లను అందజేశారు.తెలంగాణ కెనడా అసోసియేషన్ అధ్యక్షు లు శ్రీనివాస్ మన్నెం మాట్లా డుతూ ఇటువంటి కార్యక్రమా ల ను జరుపుకోవడం మూలం గా తెలంగాణ పండుగ లని సాంప్రదాయాలను భావితరా ల కు తెలియజేసి ముందుకు తీసుకు వెళ్లడానికి దోహదం చే స్తాయి అని వ్యక్తీకరించారు. ఉగాది సంబరాలను సాంస్కృ తిక కార్యదర్శి స్ఫూర్తి కొప్పు సహకారంతో శ్రీరంజని కం దూ రి, కుమారి వరుణి గుజ్జుల నా లుగు గంటల పాటు యాంక రింగ్ చేసి ప్రేక్షకులను అలరిం చారు. ఈ ఉత్సవాల్లో సాం స్కృతిక కార్యక్రమాలకు అనూ హ్యమైన స్పందన లభించింది. పలువురు పెద్దలు, చిన్నారు లు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వారి ప్రతిభను కనబ రిచారు. ఇందులో భాగంగా, 135 కళాకారులు 23 వినూ త్నమైన ప్రదర్శనలతో నాలు గు గంటల పాటు ప్రేక్షకులను అలరించారు. ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల పో టీలకు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. వేడుక లో గెలిచిన వారందరికీ చివరి లో బహుమతులు అందజేశా రు. సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు టిసిఎ లోకల్ బిజినె స్ లని కూడా ప్రతి వేడుకల్లో ప్రోత్సహిస్తు వస్తుంది. ఇందు లో భాగంగా విభిన్నమైన విక్రే త స్టాల్స్ ఈ కార్యక్రమం ఏర్పా టు చేశారు.ఉగాది కార్యక్రమా నికి విచ్చిన వారందరికీ ఉగాది పచ్చడి, భక్షాలతో కూడిన రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేయగా శ్రీరామ నవ మి కల్యాణ ఉత్సవాలకు వచ్చినవారందరికీ వడపప్పు, పానకం తో కూడిన పండుగ భోజనాలు ఏర్పాటు చేశారు. శ్రీ సీతా రాముల కల్యాణ ఉ త్సవాలను సాంస్కృతిక కార్య దర్శి స్ఫూర్తి కొప్పు సహకారం తో టిసిఎ పాలక మండలి సభ్యుల సహకారంతో విజ యవంతం చేశారు.ఈ కార్య క్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ మన్నెం, ఉపాధ్యక్షులు శంతన్ నారెళ్ళ పల్లి, కార్యదర్శి శంకర్ భరద్వా జ పోపూరి, సాంస్కృతిక కా ర్యదర్శి స్ఫూర్తి కొప్పు, సంయు క్త కార్యదర్శి ప్రణీత్ పాలడు గు, కోశాధికారి రాజేష్ అర్ర, సంయుక్త కోశాధికారి నాగేశ్వ రరావు దలువాయి, డైరెక్టర్లు శ్రీరంజని కందూరి, కోటేశ్వర్ చెటిపెల్లి, ఆనంద్ తొంట, శర త్ యరమల్ల, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చైర్మన్ నవీన్ ఆకుల, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులు శ్రీ పవన్ కుమార్ పెనుమచ్చ, శ్రీమతి మాధురి చాతరాజు, శ్రీ రాము బుధారపు, వ్యవస్థాపక కమిటీ చైర్మన్ శ్రీ హరి రావుల్, వ్యవస్థాపక సభ్యులు శ్రీ దేవేందర్ రెడ్డి గుజ్జుల, శ్రీ కోటేశ్వర రావు చిత్తలూరి, శ్రీ శ్రీనివాస తిరునగరి, శ్రీ వేణుగోపాల్ రోకండ్ల, శ్రీ రాజేశ్వర్ ఈద, శ్రీ విజయ్ కుమార్ తిరుమలపురం, శ్రీ అఖిలేష్ బెజ్జంకి, శ్రీ ప్రభాకర్ కంబాలపల్లి మరియు శ్రీ ప్రకాష్ చిట్యాల పలువురు సంస్థ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## ఖంపూర్ ఖాతిగూడ, షేకుగూడలో జై బాపు జైభీమ్ జై సంవిధాన్ యాత్ర

**నార్నూర్ ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి)** రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపడుతున్న జై బాపు జైభీమ్ జై సంవిధాన్ యాత్ర నార్నూర్ మండలంలోని ఖంపూర్, ఖాతిగూడ, షేకుగూడ గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరావ్ లోఖండే నెతృత్వంలో చెపట్టారు. ఈ సందర్బంగా రాజ్యాంగం యొక్క అవష్యకతను ప్రజలకు వివరించారు. పాలకులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ దుర్గే కాంతారావు, %ూవీజ% డైరెక్టర్ జాదవ్ కైలాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు, నసీర్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మహమ్మద్, కాంగ్రెస్ యువ నాయకుడు కోర్రల మహేందర్,చవాన్ ప్రకాష్, రమేష్, కేశవ్ పటేల్, శ్యాంసుందర్, సందీప్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పార్‌పెల్లిలో సన్న బియ్యం పంపిణీ

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమాన్ని సోమవారం రోజున పార్ పెల్లి గ్రామంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వద్నాల రాజేశ్వర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతు రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ వలన 80 శాతం పైగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు సిరాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు బిట్లింగు రజనీకాంత్, అజ్గర్, కల్లెడ భూమన్న కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాయి పేట్ మహంకాళి బ్రహ్మోత్సవ జాతరను విజయవంతం చేయండి

## అదిలాబాద్‌లో ఎంపీ, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో గోడపత్రుల ఆవిష్కరణ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** వాయుపేటలో జరిగే మహంకాళి బ్రహ్మోత్సవ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చే యాలని ఆలయ కమిటీ చైర్మ న్ కనక శంబుమహరాజ్ పి లుపునిచ్చారు. ఈ మేరకు సో మవారం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని బిజెపి కా ర్యాలయం లో సిరికొండ మండల పరిధిలో ని వాయిపేట్ లోని శ్రీ మహం కాళి దేవాలయం బ్రహ్మోత్సవ జాతర ఆహ్వాన కర పత్రాలు ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం న గేష్ ల చేతులు ద్వారా ఆవిష్క రించారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు అర్క లక్ష్మిణ్ స్వా మి, పెందోర్ బాది రావ్, పో యాం బారిక్ రావ్, కినాక విజ య్ కుమార్, హన్మంత్ రావ్ కినక, పెందూర్ లక్ష్మణ్ తది త రులు పాల్గొన్నారు.





## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా అధి కారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కా ర్యాలయ ఛాంబర్ లో నిర్వ హించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజ ల సమస్యల అర్జీలను అయన స్వీకరించారు. ఉట్నూర్ మండ లం చందోరి గ్రామానికి చెందిన పోసుబాయ్ తనకి ఏదైనా అం గన్వాడీ సెంటర్ లో ఉద్యోగం కలిపించాలని, తాండూర్ మం డలం గోపాల్ నగర్ గ్రామానికి చెందిన గట్ల నర్సయ్య తనకి మేకల లోన్, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని, నేర డిగొండ మండలం కుంటాల గ్రామానికి చెందిన సిడాం లక్ష్మి తనకు ఏదైనా ఆశ్రమ పాఠశా లలో ఆశా వర్కర్ ఉద్యోగం క ల్పించాలని కోరారు. పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖల కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దర ఖాస్తులు సమర్పించారు. సమ స్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పివో సంబంధిత శాఖల అధికారు లను ఆదేశించారు. ఈ ప్రజా వాణిలో ఎపిఓ ఏపీజీ మెస్రం, ఏఓ దామోదర స్వామి మనోహర్ ,ఈ ఈ తనజీ, పి హెచ్ ఓ సందీప్ కుమార్, మేనేజర్ శ్యా మల డిపిఓ ప్రవీణ్ జేడీఎం నా గభూషణం , అధికారులు, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## కత్తిని చూపిస్తూ చంపేస్తానంటూ బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు, అరెస్ట్

### ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

### ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్




**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** శ్రీ రామ నవమి సందర్భంగా ఆ దిలాబాద్ పట్టణంలో నిర్వహిం చిన భారీ ర్యాలీలో చించేరివా డ చెందిన తోట విగ్నేష్ కత్తిని చూపిస్తూ చంపేస్తానంటూ బె దిరించాడు. అందుకుగాను ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేయడం జరిగిందని పట్ట ణ సీఐ బి సునీల్ కుమార్ తెలి పారు. కత్తులను చూపిస్తూ బె దిరించి చంపేస్తామంటూ ప్రజ లను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి చర్యలకు పా ల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చా రు. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పట్టణంలో ఏర్పా టు చేసిన భారీ ర్యాలీలో నింది తుడు కత్తితో తిరుగుతూ ప్రజ లను భయభ్రాంతులకు గురి చే శాడని అతనిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైం. నం 153/2025 యు/సెక్ 296(బి), 351 బి ఎన్ ఎస్ తో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపా రు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రజలు ముఖ్యంగా యువకులు సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.

## మహిళా సంఘ సభ్యులకు ఆడిట్ సిఆర్పిలుగా

# నియామకం కోసం వ్రాత పరీక్ష

### పెద్ద ఎత్తున హాజరైన మహిళా సంఘ సభ్యులు

### డిఆర్డిఏ అడిషనల్ ఏపిడి జాదవ్ గోవిందరావు



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** ఆడిట్ సీఆర్పీలుగా నియామకం కోసం డి ఆర్ డి ఓ అధి కా రులు మహిళా సంఘ సభ్యుల కు రాత పరీక్షలు నిర్వహించా రు. ఈ రాత పరీక్షకు జిల్లాలోని మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై పరీక్షలు రాశా రు. స్వయం సహాయక సం ఘంలో సభ్యులు గా ఉన్న మ హిళా సంఘ సభ్యులకు సం ఘం సభ్యుల బ్యాంకు పుస్తక లావాదేవీలు, ఆడిట్ నిర్వహ ణ కోసం సంఘంలో ఉన్న మ హిళా సభ్యులను సిఆర్పిలుగా నియమం కోసం సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో ఈ రాత పరీక్ష ని ర్వహించారు. ఆడిట్ సిఆర్పి గా నియామకం కోసం వ్రాత పరీక్ష నిర్వహించారు. ఈ ఆడి ట్ సిఆర్పిల వ్రాత పరీక్ష కోసం జిల్లాలోని 17 మండలాల నుం చి 100 మంది మహిళా సంఘ సభ్యులు హాజరయ్యారని ఫై నాన్స్ డీపీఎం బాదావత్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఫైనాన్సు డిపిఎం బాదావత్ నరేందర్ మాట్లాడుతూ మహి ళా సంఘాలలో లావాదేవీలు పారదర్శంగంగా నిర్వహిస్తున్నారా లేదా సంఘాల లావా దేవీలో జరిగిన పొరపాట్లను సరి చేయడానికి రాబోయే రో జుల్లో సంఘ సభ్యులకు కూడా వారి సంఘాలలో జరిగే లావా దేవీలు పారదర్శకంగా ఉండే లా సంఘ సభ్యులకు అవగా హన కల్పించడంతోపాటు సంఘానికి సంబంధించిన పుస్తకా లను నిర్వహించడం కోసం ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. గతంలో చిన్న సంఘాల పుస్త కాలు ఎప్పుడు నిర్వహించ లేదని సంఘం ప్రారంభమైన నుం చి నేటి వరకు స్వయం సహా యక సంఘాల పుస్తకాలలో జరిగిన లావాదేవీలను ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రెండు రోజులలో ఈ వ్రాత పరీక్షలు ఉత్తీర్ణులైన మ హిళా సంఘ సిఆర్పి లకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీ డీసీ లో మూడు రోజులు నివా స శిక్షణ, రెండు రోజులు క్షేత్ర స్థాయిలో స్వయం సహాయక సంఘాల పుస్తకాల నిర్వహణ లో జరిగే లావాదేవులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అ న్నారు. ఈ ఆడిట్ చేస్తున్న సిఆర్పిలకు సంఘంలోని సభ్యు లందరికీ కలిసి పుస్తకాల ఆడి ట్ నిర్వహణ చేసినందుకు సం ఘంలో 10 లక్షల లోపు లావా దేవీలు జరిగితే సంఘం సభ్యులందరూ కలిసి సంబంధించిన సీఆర్పీకి రూ 200 రూపాయ లు చెల్లించాలని, రూ10 లక్షల నుంచి ఆపై లావాదేవీలు సం ఘంలో జరిగితే రూ 300 పారితోషికం సంఘ సభ్యులు చెల్లిం చాలని కోరారు. మే 1 నుంచి ఆడిట్ సిఆర్పి లను ప్రతి మం డలంలోని అన్ని గ్రామాసంఘా ల పరిధిలో ఉన్న సంఘాలకు ఆడిట్ కోసం పంపించడం జరు గుతుందని పేర్కొన్నారు. ఈ ఆడిట్ సిఆర్పి పరీక్షా నిర్వహ ణ జిల్లా సమాఖ్య అధ్యక్షులు కార్యదర్శులు వనజ, ప్రమీల, ఫైనాన్స్ డిపిఎం, ఫైనాన్స్ డిపి ఎం బాధావత్ నరేందర్, ఇ చ్చోడ క్లస్టర్ సిబిఐ ఆడిటర్స్ అద్యల గంగాధర్, ఉట్నూర్ క్లస్టర్ సి.బి.ఐ ఆడిటర్ రా జేందర్, ఆదిలాబాద్ క్లస్టర్ ఐ ఎడిటర్ శ్రీనివాస్, ఆడిట్ సి ఆర్పిలు పరీక్ష రాస్తున్న తీరును పరివేక్షించారు.

## ఆదిలాబాద్‌లో శ్రీ సరస్వతీ శిశు మందిర్

# అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ





**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల లో సీ బీ ఎస్ ఈ కోసం నూత న భవన నిర్మాణానికి ఆదిలా బాద్ ఎంపీ గోడెంనగేష్, ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు భూమి పూజ చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీసరస్వతి విద్యాపీ ఠం ప్రాంత సంఘటన మంత్రి పతకమూరి శ్రీనివాస్ హాజర య్యారు. ఈ సందర్భంగా నగే ష్ మాట్లాడుతూ క్రమశిక్షణకు, దేశభక్తి పెంపా పెంపొందించడా నికి శిశు మందిరాలు ఎంతో దో హదపడుతున్నాయని అ న్నా రు. ఈ కార్య క్రమంలో ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంక ర్ లు ముందుగా వేద పండి తుల మంత్రోచ్చరణాల నడు మ భూమి పూజ చేశారు. సం స్కారంతో పాటు దేశ భక్తి పై విద్యార్థులకు విలువలను తె లియజేస్తూ కాలనుగుణంగా స రస్వతి శిశు మందిరాల్లో కూడా సీబీ ఎ స్ ఈ సెల బస్ ను ప్రా రంభించనున్నట్టు శ్రీసరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటన మంత్రి పతక మూరి శ్రీనివాస్ తెలిపారు.

# సమగ్ర సర్వే నిధులు విడుదల చేయాలి

### టిజిటిటిఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహించిన సమ గ్ర కుటుంబ సర్వే నిర్వహించిన సిబ్బందికి సత్యాల నిధులు విడుదల చేయాలని టిజిటిటి ఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్య క్షుడు రవీందర్ జాదవ్ డిమాం డ్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఎనిమిరేట ర్, సూపర్వైజర్, కంప్యూటర్ ఆపరేటర్ల లకు తక్షణమే నిధు లు వారి అకౌంట్లో జమ చేయా లని, సర్వే చేసి నేటికీ ఆరు నె లలు గడుస్తున్నా ప్రభుత్వం నే టికీ నిధులు విడుదల చేయక పోవడం శోచనీయమన్నారు. సమగ్ర కుటుంబ సర్వే డబ్బు లు తక్షణమే విడుదల చేయా లని రవీందర్ కోరారు. ఈ మే రకు సోమవారం ఆయన అది లాబాద్ సిపిఓ ని కలిసి నిధు లు విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. సర్వేలో పాలు పంచుకున్న ఎనిమినేట ర్, సూపర్వైజర్, కంప్యూటర్ ఆపరేటర్, వారి నిధులు తక్షణ మే వారి అకౌంట్లో జమ చేయా లని అదిలాబాద్ సిపిఓ కిచ్చిన వినతి పత్రంలో కోరినట్లు వారు తెలిపారు. ఈ నిధులు తక్షణ మే విడుదల చేయాలని డి మాండ్ చేశారు.

# డిల్లీలో అదరగొట్టిన ఆదివాసి గిరిజన

### అదరహో జయతి జయ మామ భారతం





**ఇచ్చోడ రూరల్, ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని దుబర్ పేట్ గ్రామానికి చెందిన ప్రము ఖ ఆదివాసి కళాకారుడు ఆది వాసి సకల కళా సంక్షేమ సం ఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృం దం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వ హించిన జయతి జయ మామ భారతం అనే వీడియో డాక్యు మెంటరీ కార్యక్రమాన్ని విజ యవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సంగీత్ నాటక అకాడమీ చైర్ పర్సన్ సంధ్య పురేచ మాట్లాడుతూ దేశంలో నే మొదటిసారి మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, సంగీత్ నాటక అకా డమీ ఈ సంవత్సరం ఘన తం త్ర వేడుకలలో నిర్వహించిన జయతి జయ మన భారతం అనే కార్యక్రమాన్ని 5 వేల పై బ డి కళాకారులతో విజయవం తంగా పూర్తి చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కడం దేశం అదృష్టంగా భావిస్తున్నామని, దీనికి ఎంతో కృషి చేసిన కళా కారులకి చక్కని గుర్తింపు వ స్తుందని, భవిష్యత్తులో అనేక కార్యక్రమాలలో చక్కని ప్రదర్శ నలు చేస్తారని అన్నారు. ఈ పాటని దేశ చరిత్రలోనే మొద టిసారి చరిత్రను తిరగ రాసే పాటగా వీడియో డాక్యుమెంట రీ ఉంటుందని పేర్కొన్నారు. ప్ర ముఖ ఆదివాసి కళాకారుడు డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడు తూ జయతి జయ మామ భా రతం అనే కార్యక్రమనికి మాకు అవకాశం లభించడమే మా అ దృష్టం అంటే ప్రపంచ గిన్నిస్ రికార్డులో మాకు స్థానం లభిం చడం విశేషంగా నిలిచిందని, ఇది మా జీవితంలోనే మరువ లేని మధురానుభూతిగా ని లుస్తుందని పేర్కొన్నారు. ఈ రోజు దేశం గర్వించదగ్గ పాట ను వీడియో డాక్యుమెంటరీ ద్వారా చిత్రీకరిస్తున్న మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ సంగీత్ నాటక అ కాడమీ చైర్ పర్సన్ సంధ్యకి జానపద గిరిజన నృత్యాలు ఆ ఫీసర్ మనిషి కి మాకు ఇంత చక్కని అవకాశం ఇచ్చినందు కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం కార్యద ర్శి కాత్లే ఆనంద్, కళాకారులు గంగోత్రి, రీతు తదితరులు పా ల్గొన్నారు.

# అధికారుల అక్రమాలకు బలైతున్న కార్మికులు

### సిరిచెల్మలో ఇటుకల తయారీ బట్టి లో ఒక కార్మికుడి మృతి

### విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు నిర్ధారణ



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** అధికారుల అవినీతి అక్రమా లు నిండు ప్రాణాలను బలిగొం టున్నాయి. అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని సిరి చల్మా టైగర్ జోన్ అటవీ రేంజ్ కేంద్రంలో అక్రమంగా ఇటుక బట్టీలను కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో ఈ ఆర్టిక ఇటుక బట్టీలు కొనసాగడం కలకలం రేపుతుంది ఇటు అటవీశాఖ అధికారులు కానీ అటు రెవెన్యూ అధికారులు కానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వీరిపై కనీసం నీగా కూడా లేదు. పెద్ద ఎత్తున ఇటుక ఇలా తయారి వ్యాపారులు అధికారులకు ప్రతినెల మామూలు ముట్ట చెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అధికారులు అవినీతి అక్రమాల వల్ల అమాయక పేదలు కార్మికులు బలైపోతున్నారు. సిరి చల్మా లో అక్రమంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై అధికారుల ని ఘా పూర్తిగా లోపించింది. అ టువైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో వ్యాపా రులు విచ్చల విడిగా అక్రమాల కు పాల్పడుతూ అక్రమంగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి అమాయక కార్మికులను బలి గొంటున్నారు. టైగర్ జోన్ అట వీ ప్రాంతంలో ఎలాంటి ఇటుక బట్టీల తయారీకి అనుమతు లు లేవు. అంతే కాకుండా సిరి చెల్మ ఒక ఏజెన్సీ ప్రాంతం. ఏజె న్సీలో ఇలాంటి వ్యాపారాలకు కూడా అనుమతులు లేవు. అ యితే వ్యాపారులు సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున ము డుపులు అప్పగిస్తూ ఇలాంటి అక్రమ వ్యాపారాలకు ఒడి గ డుతున్నారు. అధికారులు జరి పే ఈ అవినీతి అక్రమాల వల్ల ఓ నిండు ప్రాణం బలై పోయిం ది. అధికారులు నియమ నిబం ధనలను అమలు పరిచి నట్ల యితే ఇలాంటి అక్రమ ఇటుక బట్టీలు వెలిసేవి కావని స్థాని కులు వాపోతున్నారు.

### విద్యుత్ షాక్ తో కార్మికుడు మృతి

ఇచ్చోడ మండలంలోని గుం డాల గ్రామ పంచాయతీ పరి ధిలో ఉన్న ఎల్లమ్మ గూడా గ్రా మానికి చెందిన షేఖ్ హుస్సేన్ 52 తన భార్య పిల్లలతో కలిసి సిరిచెల్మ గ్రామ సమీపంలో ఉన్న ఇటుకల తయారీ కేంద్రం (బట్టి)లో కార్మికుడిగా పని చే స్తున్నాడు. ఈ బట్టి అసలే అక్ర మంగా నిర్వహిస్తున్నారు. ఆపై విద్యుత్ సరఫరా కూడా అక్ర మంగా కొనసాగుతోంది. ఇటుక బట్టి వద్ద విద్యుత్ తీగలు పడి ఉండడం వల్ల అవి గమనించ ని అక్కడ పనిచేస్తున్న షేఖ్ హుస్సేన్ (32)విద్యుత్ షాక్ తగిలి అక్కడి కక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలి పారు. మృతుడికి భార్య ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



# తమ పదేళ్ల పోరాటం వల్లే ఆదిలాబాద్ విమానాశ్రయం మంజూరు

### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 7,** తాను గత పది సంవత్సరాల నుంచి చేసిన పోరాటం ఫలితంగానే అదిలాబాదులో విమానాశ్రయం మంజూర అ యిందని ఆదిలాబాద్ పార్ల మెంటు సభ్యులు గోడం నగేష్ స్పష్టం చేశారు. తాము చేసిన పోరాటం వల్ల లభించిన ఫలి తాన్ని ఇతరులు సాధించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని అది అవాస్తవమని అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఎంపీ గోడం నగేష్ మా ట్లాడుతూ అదిలాబాద్ ఎయిర్ ఫోర్స్, తోపాటు విమానాశ్ర యం ఏర్పాటు కోసం గత పదే ళ్లుగా చేసిన పోరాటం వల్లే సా ధ్యపడింది అన్నారు. రాష్ట్ర ప్ర భుత్వం కూడా కేంద్రానికి సహ కరించడం శుభ పరిణామం అ ని చెప్పారు. త్వరలోనే భూసేక రణ మౌలిక వస్తువుల ఏర్పా టు జరుగుతుందని, ప్రదాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా అది లాబాద్ జిల్లాపై దృష్టి సారించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తె లిపారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వ నిర్లక్ష్యం కారణంగానే జిల్లా కు రావలసిన కేంద్ర ప్రాజెక్టులు రాలేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సో మవారం స్థానిక క్యాంప్ కార్యా లయంలో మీడియాతో మాట్లా డారు. బీజేపి ఎంపీ, ఎమ్మెల్యే గెలిస్తే ఏమవుతుందని అన్న నాయకులకు ఎయిర్ ఫోర్స్, ఎయిర్ షిఫ్ట్ సమాధానం అని తెలిపారు. జిల్లా ప్రజల కల ఎ యిర్ పోర్టు మంజూరు చేసి నందుకు ప్రధాని మోదీతో పా టు కేంద్ర మంత్రులకు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు, పెం దుర్ రామ్, లాలా మున్నా, మ యూర్ చంద్ర, ఎన్నాల నగేష్, జోగు రవి, వేద వ్యాస్, దినేష్ మాటోలియా, కృష్ణ యాదవ్, రత్నాకర్ రెడ్డి, శ్రీనివాస్, సుభా ష్, రాకేష్, భూమేష్ తదితరు లు పాల్గొన్నారు.

# భోస్ర గ్రామానికి త్రాగునీరు సమస్యపై స్పందించిన అధికారులు

### ప్రజల సమస్యల్లో విలేకరుల పాత్ర కీలకం





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 7** బజార్ హత్నూర్ మండలంలోని భోస్ర గ్రామానికి త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు పలు మార్లు ఎంపిడిఓ శ్రీనివాస్ కు తాగునీరు సమస్యను పరిష్కరించాలని చెప్పిన చేయక పోవడం వలన పత్రిక మీడియా ద్వారా తాగునీరు సమస్యను తెలియజేయడం జరిగింది. తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి బజార్ హత్నూర్ మండల పరిధిలోని భోస్ర గ్రామ ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ త్రాగునీటిని రోజు రెండు సార్లు టాంక్ నింపాలని ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా తాత్కాలికంగా గ్రామముల్లోని బావి శిథిల స్థితిలో ఉన్న దృశ్యాలను చూసి పాలన అధికారి దృష్టికి తీసుకెళ్తా అన్నారు. మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం అని అన్నారు. పాత్రికేయుల అభివృద్ధిలో కీలకంగా పని చేస్తూ ప్రజా సమస్యలను ఎనలేని కృషి చేస్తున్నారు. వాస్తవాలు తెలియజేస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి పత్రిక ద్వారా తీసుకెళ్తున్నారు. అందుకుగాను భోస్ర గ్రామ ప్రజల తరపున పాత్రికేయులకు అందరికీ అభనందనలు తెలుపుతూన్నారు మరియూ మా భోస్ర గ్రామములో ఒక భోర్ కూడా లేదు మిషన్ భగీరథ నీళ్ళు లేని ఎడల మకు ఉన్న ఒకే ఒక్క ఆధారం బావి ఆ బావి శిథిల అవస్థలు ఉన్నందున పాలన అధికారి దృష్టికి తీసుకెళ్లి బావిని మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ మండలం లోనీ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ అన్నారు. ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని మాజి ఎంపిటిసి సొంటకే గజానంద్ అన్నారు. ఇప్పటికైనా నీటి సమస్య పరిష్కరించక పోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని గ్రామస్థులు తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డీఇ, ఏఈ వెంకటేష్ ఎంపిడిఓ శ్రీనివాస్ ఎంపీఓ మహేందర్ తో పాటు భోస్ర గ్రామ ప్రజలు చెందపురే సూర్యకాంత్, న్యనోభ, నందేవ, మరియ మహిళలు పాల్గొన్నారు.